తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం 10 జూలై 2025 | పేజీలు : 08

*12 ఏళ్ల వయసులో నడిపించే నాన్న దూరమయ్యాడు.... ఆడిపాడే వయసులో ఆకలి తీర్చుకునేందుకు నానా అవస్థలు పడ్డాడు తన అనుకున్న లక్ష్యాన్ని చేరడానికి పెట్రోల్ బంకులో పనిచేశాడు గోడలకు పెయింటింగులు వేశాడు కష్టాన్ని నమ్ముకుని కన్నీళ్లను దిగమింగుకొని ఓవైపు బడి పాఠాలు మరోవైపు జీవిత పాఠాలు నేర్చుకున్నాడు ఎన్ని అవాంతరాలు ఎదురైనా పట్టు వదలని విక్రమార్కుడిలా ముందుకు సాగి ఈ పెయింటర్ అయ్యాడు కలెక్టర్ అతను ఎవరో కాదు ప్రస్తుతం మన జిల్లాను ఏలుతున్న కలెక్టర్ జీవితం వడ్డించిన విస్తరి కాదు కష్టపడకుండా ఏదీ రాదు అనే సూత్రాన్ని నమ్మి విజయాన్ని అందుకొని నేటి యువతకు ఆదర్శంగా నిలిచినా ఆయన కథను కదిలిస్తే....*




## పెట్రోల్ పోసి.. ఇంటికి రంగులు వేసి

# ఈ పెయింటర్ అయ్యాడు కలెక్టర్

### ఒంటరి పోరాటంతో ఇంటింటా ఎదిగిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

- పొలం పనులు చేసుకుంటూనే పాఠాలు విన్నడు..
- చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన విషాదం..
- అయినా పట్టు వదలని విక్రమార్కుడిలా ముందుకు..
- కన్నీటిని దిగమింగాడు కలెక్టర్‌గా ఎదిగాడు..

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) :** మహబూబ్ నగర్ జిల్లా నర్వ మండలం శ్రీపూరం గ్రామానికి చెందిన సి.నారాయణరెడ్డి చిన్న వయసులోనే తండ్రి చెన్నారెడ్డి తల్లి నర్సింగమ్మ తండ్రి చిన్నప్పుడే మరణించాడు అయిన ఆయన అడుగులు వెనక్కి పడలేదు ఇల్లు గడవడమే కష్టంగా ఉండేది పెట్రోల్ బంక్ లో పని చెయ్యడమే కాదు ఇండ్లలో పెయింట్ వేస్తూ చదువుకునే వారు కష్టాల కడలిలో నిండిపో యాడు అయిన ఉన్నత శిఖరాలకు ఎదిగాడు పొలం పనులు చేసుకుంటూనే పాఠాలు విన్నాడు పెట్రోల్ బంకులో పనిచేస్తూ పై చదువులు చదివాడు ఎన్నో అవరోధాలు ఎదురైనా ముందుకు సాగాడు కలెక్టర్ కావాలనుకున్న తన కళ నెరవేర్చుకున్నాడు 2009లో గ్రూప్ వన్ స్టేట్ నాలుగో ర్యాంకు సాధించాడు తండ్రి చెన్నారెడ్డి తల్లి నర్సింగమ్మ పూర్తి వ్యవసాయ కుటుంబం వ్యవసాయం పైనే ఆధారపడి జీవించేవారు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఏదైనా సాధించవచ్చు అంటారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తను ఏడవ తరగతి చదువుకునేట పృడే తండ్రి చనిపోయాడని దిక్కుతోచని స్థితిలో పొలం బాట పట్టిన పుస్తకాన్ని మాత్రం వదిలిపెట్టలేదు కష్టాలు చుట్టుముట్టిన ఖాళీగా ఉన్నప్పుడల్లా పొలానికి వెళ్లి వ్యవసాయ పనులు చేస్తూ చదువుకున్నాడు రైతే మారాజు అంటాడు రైతు ఐదు వెళ్ళు బురదలోకి వెళ్తేనే మన నోట్లోకి ఐదు వెళ్ళు వెళ్తాయని అన్నం పెడుతున్న రైతును మనం గౌరవించుకోవాలని ప్రధానంగా రైతన్న సమస్యల పైన దృష్టి పెట్టి ఆ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు...

## రైతు కష్టానికి తోడ్పాటు

# జిల్లా అభివృద్ధికి నారాయణరెడ్డి చొరవ

2 *రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, విద్య, వైద్యం, మరియు రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన మాటల్లో, "రైతు ఐదు వేలు బురదలోకి వెళ్తేనే మన ఐదు వేలు నోట్లోకి వెళ్తాయి," అని రైతుల కష్టం, వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేశారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల తనిఖీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూ సంబంధిత సమస్యల పరిష్కారం, మరియు ప్రభుత్వ భూముల రక్షణలో ఆయన చురుకైన చర్యలు తీసుకుంటున్నారు.*




## బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రోసరీ

### స్టోర్‌ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

# ఆక్రమిస్తే అడ్డుకుంటాం

### స్థానికులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి
- తార్నాక క్రాస్ రోడ్డు మెయిన్ రోడ్‌పై తనిఖీ




**హైదరాబాద్, జూలై 09 (జనంసాక్షి) :** తార్నాక క్రాస్ రోడ్డు మెయిన్ రోడ్‌పై రోడ్లను ఆక్రమిస్తూ వ్యవహరిస్తున్న వీధి దుకాణాలు స్థానిక పౌరులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయి. రోడ్డుపై ఈ దుకాణాలు పెట్టడంతో పాదచారులు నడవడానికి బాగా ఇబ్బంది పడుతున్నారు. అలాగే, కొంతమంది వ్యాపారులు చెత్తను రోడ్డుపై వేస్తూ పరిసరాల శుభ్రతను దెబ్బతీస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి తార్నాక చౌరస్తా చేరుకుని ఆక్రమణలపై తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో తార్నాక ప్రధాన రహదారిపై అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసిన అక్రమ దుకాణాలను గుర్తించి వెంటనే తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ..."పౌరుల సౌకర్యం, నగర శుభ్రత

రైతు ఐదు వేలు బురదలోకి వెళ్తేనే మన ఐదు నోట్లోకి వెళ్తాయి రైతు కష్టపడి పండిస్తేనే మనం బ్రతుకుతున్నాం అంటారు ఆ కలెక్టర్ ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతూ జిల్లాను అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తూ నిరంతరం రైతులకు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలన్న ఆ ప్రాంతా రూపురేఖలు మారాలన్న జిల్లా కలెక్టర్లదే కీలకపాత్ర అయితే రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం చూపుతూ ప్రభుత్వ పథకాల అమలుతో పాటు విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారు జిల్లాలోని అన్ని శాఖల వ్యవస్థలను చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు జిల్లాలో అభివృద్ధి పనులు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టారు ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నారు తరచుగా ప్రభుత్వ ఆసుపత్రులు పాఠశాలలను తనిఖీ చేస్తున్నారు ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు ఈ క్రమంలో అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు భూభారతిలో వచ్చిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు మిగతా జిల్లాలతో పోలిస్తే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రంగారెడ్డి జిల్లా అగ్రస్థానంలో నిలిచింది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు ఇప్పటివరకు జిల్లాకు 17,440 ఇండ్లు మంజూరు అయితే 10,772 ఇండ్లు గ్రౌండింగ్ దశలో ఉన్నాయి అయితే జిల్లాలో ప్రభుత్వ దేవాదాయ భూదాన్ భూములను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తో జనంసాక్షి నిర్వహించిన ఇంటర్వ్యూ మీ ముందుకు....

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) :





## రైతు కష్టానికి తోడ్పాటు.. జిల్లా అభివృద్ధికి

# నారాయణరెడ్డి చొరవ

### రైతు ఐదు వేల్లు బురదలోకి వెళ్తేనే
## మన ఐదు వేల్లు నోట్లోకి వెళ్తాయి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**

- **ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**
- **విద్యా వైద్యం పైనే ఆ కలెక్టర్ ప్రత్యేక దృష్టి**
- **ప్రభుత్వ ఆసుపత్రులు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తున్న కలెక్టర్**
- **రంగారెడ్డి జిల్లాలో తనదైన మార్క్..**
- **జిల్లా కలెక్టర్ పనితీరుపై జనంసాక్షి ముఖాముఖి**

**జనంసాక్షి ప్రతినిధి:** భూభారతిలో భాగంగా రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యాప్తంగా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి ఎన్ని పరిష్కారం అయ్యాయి పరిష్కారం కాని వాటిపై ఎలాంటి ప్రయత్నం చేయబోతున్నారు..

**కలెక్టర్:** **రెవెన్యూ సదస్సులో ఇప్పటివరకు 22 వేల ఫిర్యాదులు వచ్చాయి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాం ఆగస్టు 15వ తేదీ లోపు పూర్తిస్థాయిలో సమీక్షించి పరిష్కరించేందుకు కృషి చేస్తాం..**

**జనంసాక్షి ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఏకరూప దుస్తులు 100శాతం అందాయా..

**కలెక్టర్:** **ఇప్పటికే పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఏకరూప దుస్తులు సుమారుగా విద్యార్థులకు అందజేశాం కొంతమేరకు ఏకరూప దుస్తులు అందలేదు వాటిని కూడా విద్యార్థులకు త్వరలోనే అందించేందుకు కృషి చేస్తాం..**

**జనంసాక్షి ప్రతినిధి:** వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై మీరు ఎలాంటి ఆదేశాలు జారీ చేస్తున్నారు..

**కలెక్టర్:** **ఇప్పటికే పూర్తి స్థాయిలో అధికార యంత్రం గాని అలర్ట్ చేశాం ఎక్కడ కూడా మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశాం బ్లీచింగ్ పౌడర్‌తో ఈగలు దోమలు ప్రబలకుండా చర్యలు చేపట్టేందుకు వర్షాకాల సమయంలో ఏ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం..**

**జనంసాక్షి ప్రతినిధి:** రేషన్ కార్డులు పరిస్థితి ఏంటి కొంత గందర గోళం నెలకొన్న పరిస్థితి కనిపిస్తుంది..

**కలెక్టర్:** **అర్హులైన వారికి రేషన్ కార్డులు అందజేసేందుకు కృషి చేస్తున్నాం ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ కార్డులు వచ్చేందుకు కృషి చేస్తాం..**

**జనంసాక్షి ప్రతినిధి:** జిల్లాలో భూసేకరణ ఫార్మాసిటీ గ్రీన్ సిటీ నుండి కొన్ని చోట్ల రైతుల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతుంది..

**కలెక్టర్:** **ప్రస్తుతం భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయస్థానాల ఆదేశాలతో పాటు ప్రభుత్వ ఆదేశాల మేరకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తున్నాం కచ్చితంగా రైతులకు న్యాయం చేస్తాం..**

**జనంసాక్షి ప్రతినిధి:** హైదరాబాద్ రంగారెడ్డి ఔటర్ చుట్టూ పక్కల ఉన్న మండలాల్లో ఉన్న భూములకు రైతుబంధు నిలిచిపోయినట్టుంది కదా వచ్చే అవకాశాలు ఏమైనా ఉన్నాయా

**కలెక్టర్:** **గతంలో రైతుబంధు ఆగిన మాట వాస్తవం తర్వాత మాత్రం ప్రక్షాళన చేసి వ్యవసాయానికి సాగుయోగ్యమైన భూములకు రైతుబంధు అందించేందుకు కృషి చేస్తున్నాం..**

**జనంసాక్షి ప్రతినిధి:** విద్యాశాఖ లో డిప్యూటేషన్ల వల్ల గ్రామీణ గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నష్టం జరుగుతుంది కదా.

**కలెక్టర్:** **వాస్తవమే విద్యార్థుల సంఖ్యను బట్టి హైదరాబాదు రంగారెడ్డి చుట్టుపక్కల విద్యార్థుల సంఖ్యను బట్టి విద్యార్థులకు న్యాయం చేయడం కోసం డిప్యూటేషన్లు కొనసాగుతున్న మాట వాస్తవం కచ్చితంగా గ్రామీణ గిరిజన ప్రాంత విద్యార్థులకు కూడా న్యాయం చేస్తాం..**

**జనంసాక్షి ప్రతినిధి:** జిల్లావ్యాప్తంగా కొన్నిచోట్ల ప్రభుత్వ భూములు దేవాదాయ భూదాన్ భూములు కబ్జాకు గురవుతున్నాయనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి..

**కలెక్టర్:** **అవును రంగారెడ్డి జిల్లాలో ఇప్పుడు అతిపెద్ద సమస్యగా ఈ సమస్యనే కనిపిస్తోంది కచ్చితంగా ప్రభుత్వ భూములను కాపాడేందుకు కృషి చేస్తున్నాం**

**జనంసాక్షి ప్రతినిధి:** ఈ మధ్యకాలంలో కొన్ని ప్రాంతాల్లో పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు పోయిన పరిస్థితి నెలకొంది జిల్లా పరిధిలో ఉన్న పరిశ్రమలను సంబంధిత అధికారులు మొదటి నుండి కూడా కనీసం తనిఖీలు చేయడం లేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి..

**కలెక్టర్:** **నిబంధనలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా శాఖల అధికారులను త్వరలోనే తనిఖీల నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాం..**

జనంసాక్షి ప్రతినిధి: యువతకు మీరు ఇచ్చే సందేశం ఏంటి

కలెక్టర్: నేటి సమాజంలో యువత చదువు పైన దృష్టి పెట్టాలి తమ అనుకున్న లక్ష్యం కోసం ప్రయత్నించాలి పేదరికానికి చదువు అడ్డుకానే కాదు....

## బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రోసరీ స్టోర్ ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ జూలై 09 ( జనం సాక్షి):** చిల్కానగర్ డివిజన్ లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రాసరీ స్టోర్ ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రాసరీ స్టోర్ ని ప్రారంభించడం ఎంతో శుభసూచకమని బంజారాహిల్స్ ,జూబ్లీహిల్స్ లాంటి గొప్ప ప్రాంతాలలో ఏర్పాటు చేయాల్సిన బిగ్ బాస్కెట్ స్టోర్ ని చిల్కానగర్ డివిజన్లో ఏర్పాటు చేస్తున్నారంటే ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి విశాలమైన రోడ్లు ఎక్కువ శాతం ఉద్యోగులు నివసించే ప్రాంతంగా చిల్కానగర్ డివిజన్ మారిందని, ప్రాంతం కూడా దినదిన అభివృద్ధి చెందుతున్న విషయాన్ని తెలుసుకున్న పెద్ద పెద్ద సూపర్ మార్కెట్‌ల యాజమాన్యం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం నిజంగా కూడా చాలా సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సభ్యులు, బిగ్ బాస్కెట్ యాజమాన్యం కృష్ణ, సంతోష్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## ఆక్రమిస్తే అడ్డుకుంటాం



కోసం ఇటువంటి ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగిస్తాం. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, రోడ్లపై అక్రమ దుకాణాలు పెట్టడం అనేది తీవ్రంగా నిషేధించబడింది. జీహెచ్ ఎంసీ అధికారులకు ఈ అంశంలో ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జీహెచ్ ఎంసీ సర్కిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల నుంచి డిప్యూటీ మేయర్ ఈ స్పందనకు మంచి స్పందన లభించింది.

### కార్మిక వ్యతిరేక విధానాలతో
## కట్టు బానిసలు చేయడం తగదు

**దుండిగల్ సిఐటియు మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి.**




**నిజాంపేట్ జూలై 09( జనం సాక్షి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం కార్మిక వర్గాన్ని బలి చేస్తుందని బొడిగె లింగస్వామి తెలిపారు. ఈ మేరకు బుధవారం దుండిగల్ గండిమైసమ్మ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తాలో ర్యాలీ తోపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను కట్టు బానిసల్లాగా తయారు చేయడం కోసం కార్మిక చట్టాలను మారుస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కనీస వేతనాలు అమలు చేయడం లేదని, పని గంటల భారాన్ని ఎక్కువ చేసేందుకు తీసుకువచ్చే లేబర్ కోడ్లను విరమించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ సత్యనారాయణ వీరమల్లు,సత్యం ,నరసింహ, ఎల్లయ్య ,సూరి, పెంటేష్, శ్రీను, రాధా, అనిత, హంస ,లలిత ,పద్మ ,స్వరూప పద్మావతి, నవనీత ,తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జులై 9(జనం సాక్షి) :** మంచాల మండలం ఆరుట్ల. గ్రామంలో రైతులకోసం సొసైటి బ్యాంక్ స్థలంలో సొసైటి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్.రెడ్డి, మంచాల యంపిడివో బాలశంకర్, సొసైటి బ్యాంక్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ యాదవ్, తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా చైర్మన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ నిర్మాణం పనులు అతి త్వరలో పూర్తి చేసి రైతులు కూరగాయలు అమ్ము.కోవటానికి అన్ని వసతులతో అందుబాటు లోకి తెస్తాం అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆరుట్ల గ్రామ మాజీ ఎంపిటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్, ఆరుట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరమోని అశోక్ ,జిలమోని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## డిఎంఎఫ్టి నిధులు మంజూరులి



**కేశంపేట, జూలై 9 (జనంసాక్షి) :** మండలానికి డిఎంఎఫ్టి నిధులు మ ంజూరు అయినట్టు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో వికలాంగుల పునరా వస కేంద్ర భవన నిర్మాణానికి 20 లక్షలు, నిర్దవెల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 13 లక్షల 30 వేల నిధులు మంజూరు అయ్యాయన్నా రు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మండల కాంగ్రెస్ పార్టీ తరపున వీరేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## తాగి వేధిస్తున్న భర్తను హత మార్చిన భార్య



**రాజేంద్రనగర్, జూలై9 (జనంసాక్షి) :**ఏపని చేయకుండా నిత్యం మద్యం తాగుతూ భార్యను వేధిస్తున్న భర్తను భార్య హత్య చేసింది. ఈ ఘటన మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ని వట్టేపల్లిలో బుధవారం ఉదయం 10:30 గంటలకు జరిగింది. మైలార్ దేవ్‌పల్లి ఇన్స్పెక్టర్ నరేందర్ తెలిపిన ప్రకారం వట్టేపల్లికి చెందిన షేక్ మహ్మద్, షేక్ ఫరీధా దంపతులు వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొన్ని నెలల కిందట నుంచి షేక్ మహమ్మద్ ఏ పని చేయకుండా పీకలలోతు మద్యం తాగి భార్యను వేధిస్తుండేవాడు.బుధవారం రోజున ఉదయమే మద్యం సేవించి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో భార్య ఫరీధా భర్తను పదునైన బండరాయితో కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## విటల్ గౌడ్ ను పరామర్శించిన బిజెపి నేతలు



**కేశంపేట్ , జూలై 9 (జనంసాక్షి):** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు విఠల్ గౌడ్ ఇటీవల గొంతుకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య కొత్తపేటలోని విటల్ గౌడ్ స్వగృహానికి చేరుకొని పరామర్శించారు. యోగక్షేమాలు తెలుసుకోవాలని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మోటే శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షురాలు రొల్ల రాధిక గౌడ్, నాయకులు పసుపుల ప్రశాంత్ , రొల్లు రఘు రాములు గౌడ్, పాండురంగారెడ్డి , కంచుకోట నర్సింలు , సిల్వేరు లింగయ్య, పద్మ కృష్ణయ్య , పులిజల శ్రీకాంత్ గౌడ్, రమేష్ గౌడ్, రెడ్యా నాయక్ , శివ ఉన్నారు.

## బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య



**కేశంపేట్ , జూలై 9 (జనంసాక్షి) :** కుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత పడి తీవ్రంగా నష్టపోయిన రైతు కృష్ణయ్యను ప్రభుత్వం వెంటనే ఆదుకో వాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చౌలపల్లి గ్రామానికి చెందిన రైతు కృష్ణయ్యకు చెందిన గొర్రెల మందపై మంగళవారం రాత్రి కుక్కలు దాడి చేసిన ఘటనలో 21 గొర్రెలు మృతి చెందాయి. సమాచారాన్ని తెలుసుకున్న అందే బాబయ్య స్థానిక బిజెపి నాయకులతో కలిసి రైతు కృష్ణయ్యను పరామర్శించారు. స్థానికంగా ఉండే పౌల్ట్రీ ఫామ్ నిర్వాహకులు చనిపోయిన కోళ్లను బహిరంగ ప్రదేశాల్లో వేయడం వల్ల వాటిని తినడానికి అలవాటు పడ్డ కుక్కలు మూగజీవాలపై దాడులకు పాల్పడుతున్నాయన్నారు. కుక్కల దాడిలో బాధిత రైతుకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని అన్నారు. సంబంధిత అధికారులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు రోల్ల రాధిక , నాయకులు పసుపుల ప్రశాంత్, రోల్లు రఘు రాములు గౌడ్ , పద్మ కృష్ణయ్య , రమేష్ గౌడ్, కంచుకోట నర్సింలు, పాండురంగారెడ్డి, ఎస్ నరసింహులు, రమేష్, శ్రీశైలం, వెంకటేష్, లక్ష్మయ్య, సాయిరాం, మణికంఠ పాల్గొన్నారు.

# బోనాలకు భారీగా నిధులు మంజూరు

- ఉప్పల్ నియోజకవర్గంలో 187ఆలయాలకు రూ.55.37 లక్షల నిధులు
- ఆలయ కమిటీలకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ అద్దంకి, ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి.



**ఉప్పల్ జూలై 09 (జనంసాక్షి):** బోనాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేసిందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ గారు పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోనే రూ.20 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాలను జరుపుకునేందుకు ఆలయాల వద్ద కావాల్సిన ఏర్పాట్లకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని 187ఆలయాలకు రూ.55,37, 500 చెక్కులను బుధవారం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ , నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఎంజిఆర్ఐ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆయా ఆలయాల నిర్వాహకులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి గారు,స్వర్ణరాజ్ శివమణి గారు ఈ ఓ వెంకన్న గారు,ఆలయాల కమిటీ ప్రతినిధులు, దేవాదాయ ధర్మాదాయ శాఖాధికారులు ,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదు

- ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్




**కుత్బుల్లాపూర్ జూలై 9 (జనంసాక్షి):** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతాంగ విధానాలలో మార్పులు వచ్చే వరకు తమ పోరాటం ఆగదని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ఏఐటీయూసీ, సిఐటియు, టియుసిఐ ఆధ్వర్యంలో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో నిర్వహించిన బందు కార్యక్రమానికి వివిధ సంఘాల నాయకులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎండి యూసుఫ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను ప్రవేశపెట్టి కార్మికులను బానిసలుగా మారుస్తుందని విమర్శించారు. 15 లక్షల ఉద్యోగస్తులను నోటిఫై చేయకుండా ఆలయాపన చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ దశాబ్దంగా ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ మీటింగ్‌ను ప్రభుత్వం జరుపలేదని గుర్తు చేశారు. వెంటనే కార్మికుల సమావేశాలు నిర్వ హించి వారి సమస్యలను చర్చించాలని సూచించారు. ఇలాంటి సమావేశాలు జరగకుండా కోడ్‌లను అమలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నా యకులు ఈశ్వర్, ఏఐటియుసి నాయకులు నరసింహారెడ్డి, సాయిలు, సదానందం, మల్లేష్, కే శ్రీనివా స్, సుంకిరెడ్డి, మహేందర్, బోనాల కనకయ్య, చంద్ర కాంత్, భీమేష్, జార్జ్, సిఐటియు నాయకులు దేవదానం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య




**చేవెళ్ల,జూలై 09 (జనంసాక్షి):** నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పేర్కొన్నారు. అఖిలభారత సార్వత్రిక సమ్మెలో భాగంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతనలో అఖిలభారత సార్వత్రిక సమ్మెలో భాగంగా ర్యాలీ నిరసన హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి దిగ్బంధం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం , రైతుల పైన దాడి చేయడం మొదలు పెట్టారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడి దారి వర్గానికి కొమ్ముకాస్తూ నాలుగు కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయాన్ని చేశారని అన్నారు. కార్మికులకు 29 రకాల చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేటు కార్పోరేట్లకు ప్రైవేటీకరణ చేయడం ఆపాలన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే దానికి భిన్నంగా భారతదేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా దేశంలో నిరుద్యోగం, పేదరికం పెరిగిపోతుందని, రైతుల ఆకలి చావులు ఆగటం లేదని మరి దేశం ఎలా వెలిగిపోతుందో మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి మాట్లాడుతూ...

కార్మికుల స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్టు వ్యవస్థ ను రద్దు చేయాలని, భవన నిర్మాణ రంగ కార్పొరేష న్ను పునరుద్ధరించాలని అన్నారు. కనీస వేతనాల చట్టాలను పకడ్బందీగా అమలు చేసి కార్మికులకు ఎస్ఐపిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం, కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, సుభాన్ రెడ్డి, నాలుగు మండలాల కార్యదర్శులు మల్గారి సత్తిరెడ్డి, కే శ్రీనివాస్, సుధీర్, శ్రీశైలం, ఇన్ సాబ్ జిల్లా అధ్యక్షు డు యండి మక్బూల్, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ వడ్ల మంజుల, మీనాక్షి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి, బిఓసి జిల్లా నాయ కుడు జె శ్రీనివాస్, బోనాల ప్రభాకర్, యాదగిరి, అనెక్స్ గ్లాస్ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరువతో బీసీ స్మశానవాటికలో బోరు,హ్యాండ్ పంపు ఏర్పాటు

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ నేత రాజ్ కుమార్
- స్మశాన వాటిక పూర్తి అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి



**తాండూరు జులై 9(జనంసాక్షి):** తాండూర్ పోలీస్ స్టేషన్ వెనకాల బీసీ స్మశాన వాటికలో నీటి వసతి కొరకు బోరు మరియు చేతి పంపు ఏర్పాటుకు ప్రత్యేకంగా చోరువ తీసుకొని ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే బుయ్యన్ని మనోహర్ రెడ్డికి జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా బీసీ స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. అందుకు బీసీ నేత రాజ్ కుమార్ అనేకమార్లు అధికారులకు ,ప్రజాప్రతినిధులకు విన్నవించారు. గత రెండు నెలల క్రితం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి రాజ్ కుమార్ మరియు బీసీ సంఘం నాయకులు స్మశాన వాటిక అభివృద్ధికి వినతి పత్రం ఇచ్చారు. అందుకు వారు స్పందించి కొన్ని నిధులు స్మశాన వాటిక అభివృద్ధి కొరకు కేటాయించారు .అదేవిధంగా బోరు వేయించి చేతిపంపు ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేశారు. స్మశాన వాటిక పూర్తి అభివృద్ధి చెందాలంటే దాదాపుగా 65 లక్షల రూపాయలు నిధులు కావాలని అందుకు ఎమ్మెల్యే మరిన్ని నిధులు కేటాయించాలని రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేసిన కార్మిక వర్గం

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి



**హయత్ నగర్, జులై 9 (జనంసాక్షి):** ఆటోనగర్ లో కంపెనీలలోని కార్మికులు పనులను నిలిపి వేసి సమ్మెను విజయవంతం చేశారని, కార్మికులంతా ఏకమై సమ్మెను కొనసాగిస్తూ ముందుకు సాగారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి తెలిపారు. సమ్మెలో భాగంగా ఆటో నగర్ లోని టాటా మోటార్, మహేంద్ర మోటార్, శ్రీరామ ఇండస్ట్రీ, అశోక్ లేలాండ్, టాటా మోటార్, జస్వార్ టిసిఐ తదితర కంపెనీల ముందు పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ అనేక సంవత్సరాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాటిని రద్దుచేసి కార్మికులను, యాజమాన్యాలకు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, డిమాండ్ చేస్తూ కొనసాగిన సమ్మె విజయవంతం అయిందని వారు అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ అప్రెంటిస్లు, ట్రైనీలు వంటి రూపాలలో వివిధ పథకాల కింద పనిచేస్తున్న కార్మికులు ఎవరిని చేయరాదని, కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులతో సహా అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని వారు కోరారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి, ఎన్పీఎస్, యుపిఎస్లను రద్దు చెయ్యాలని, బోనస్ ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపు, అర్హతలపై అన్ని సీలింగ్ లను తొలగించాలి, గ్రాడ్యుటి మొత్తాన్ని పెంచాలని, యూనియన్ కొరకు దరఖాస్తు చేసుకున్న 45 రోజుల వ్యవధిలో కార్మిక సంఘాలు తప్పనిసరి రిజిస్టర్ చేయబడాలని ఐఎల్ఓ సమావేశాలు సీ 87, సి 98 లను తక్షణమే ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలను నియంత్రించి ఆహారం, మందులు వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, యంత్రాల వంటి ముఖ్యమైన వస్తువులను జిఎస్టి పరిధి నుండి తొలగించాలని వారు కోరారు. పెట్రోలియం ఉత్పత్తులు, వంటగ్యాసులపై సెంట్రల్ ఎక్స్చేంజ్ పన్నును గణనీయంగా తగ్గించాలని, ఆహార భద్రత చట్టానికి హామీ ఇవ్వాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను సరళతరం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు సర్కిల్ నాయకులు చింతపల్లి కృష్ణయ్య, సిపిఎం నాయకులు కొత్త గణేష్ గౌడ్, తిరుమల సంధ్య, భీమనపల్లి కనకయ్య, మధ్యాహ్న భోజనం కార్మికులు లక్ష్మమ్మ, మద్దెల కృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ



**కొడంగల్ ,జూలై 09 (జనంసాక్షి):** కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల కోసం కార్పొరేట్ల కోసం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ప్రాథమిక హక్కుల రక్షణకై జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కొడంగల్ డివిజన్లోని సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ ప్రదర్శన. కొడంగల్ లో సిఐటియు ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో మహాదేవుని గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ ప్రదర్శన సమ్మెలో భాగంగా నిర్వహించడం జరిగింది. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల రక్షణకై ఈరోజు 9 జులై దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కొడంగల్ లో నిర్వహించిన సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల కోసం పెట్టుబడుదారుల కోసం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కొడ్లను వెంటనే రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక వర్గానికి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు ఏర్పడిందని అన్నారు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కొడ్లను అమలులోకి తెచ్చారని ఎనిమిది గంటల పనిని రద్దుచేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని విమర్శించారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బు స్స మాట్లాడుతూ సామాజిక భద్రతా పథకాలకు నిధులు తగ్గిస్తూ చివరకు కార్మిక సంఘాలను సైతం రద్దు చేసేం చేసేందుకు కూడా బరితెగించిందని విమర్శించారు యాజమాన్యాలతో బేరసారాలు ఆడే హక్కును తొలగించి భారత్ న్యాయ సంహి త చట్టం ద్వారా నాన్బెలబుల్ కేసులుగా మార్చడం పని స్థలాల వద్ద గేటు మీటింగ్లో కరపత్రాలు పంపిణీ వాటిని సైతం నిషేధించడం రాజ్యాంగం కల్పించిన హక్కులన్నీ తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను స్కీమ్ వర్గాలను కార్మికులుగా గుర్తించకుండా వెట్టి చేసే విధంగా లేబర్ కోడ్లను రూపొందించాలని విమర్శించారు కార్మిక చట్టాలను రాజ్యాంగమునీ కాపాడుకోవడానికి ప్రజలు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ నాయకులు వెంకటయ్య పకీరప్ప చంద్రకళ. దౌల్తాబాద్ మండల కార్యదర్శి కుర్మాని సాయిలు బొమ్రాస్పేట్ మండల నాయకులు డప్పు రాములు. వెంకటయ్య రాములు ఆశ వర్కర్ల సంఘం నాయకులు మంజుల పద్మ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ హాస్టల్ వర్కర్స్ మధ్యాహ్న భోజనం ఆటో యూనియన్ మిషన్ భగీరథ కార్మికులు రాజు.తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్‌లో ఘనంగా ఏబీవీపి ఆవిర్భావ దినోత్సవం



**అల్వాల్, జూలై 9(జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని అల్వాల్‌లోని నారాయణ, ఆదర్శ్, వైభవ్, అభ్యాస్, శ్రీ చైతన్య కళాశాలల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారులు భారీ ర్యాలీ నిర్వహించి, జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కత్తి రామ్, అనిల్, అల్వాల్ ఏబీవీపీ కార్యదర్శి రిషి, అక్షిత్ రెడ్డి, సుశాంత్‌తో పాటు విద్యార్థి, విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోనాల పండుగ పూర్తి ఏర్పాట్ల పై వినతి పత్రం



**రాజేంద్రనగర్,జులై9(జనంసాక్షి):** రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బోనాల పండుగ సందర్భంగా అమ్మవార్ల దేవాలయ వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి ఉప కమిషనర్ కె.రవి కుమార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు బుధవారం రాజేంద్రనగర్ బిజెపి అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి ఈ నెల 21న శివరాం పల్లి , రాజేంద్రనగర్, ఉప్పర్‌పల్లి, బుద్వేల్ ఎర్రబొడ ప్రాంతాలలో శానిటేషన్, వీధిదీపాల నిర్వహణ, రోడ్ల గుంతల మరమ్మత్తులు, ఫాగింగ్ తదితర ఏర్పాట్లు పై పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, సత్య నారాయణ ముదిరాజ్, కోరని సదానంద్, హరికిషన్ జీ, సోల్కర్ రెడ్డి, బండారి బాల కృష్ణ, మల్లేష్ చారి, విజయ్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి లు ఉన్నారు.

## గ్లో బై కీర్తిలాల్స్ షోరూం ప్రారంభం

**ఖైరతాబాద్ , జూలై 09 (జనంసాక్షి) :** హౌస్ ఆఫ్ కీర్తిలాల్స్ నుండి వచ్చిన ఆధునిక డైమండ్, గోల్డ్ జ్యువెలరీ బ్రాండ్ గ్లో బై కీర్తిలాల్స్ తమ నూతన షోరూమ్‌ను నగరంలోని ఆర్ కేవీ రోడ్‌లో తన అ త్యాధునిక ప్రత్యేక షోరూమ్‌ను ఏర్పాటు చేసినట్లు కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంత కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ నూతన షోరూం దేశ వ్యాప్తంగా బ్రాండ్ విస్తరణలో మరో ముఖ్యమై న మైలురాయిగా నిలుస్తుందని వెల్లడించారు. అ త్యంత ప్రైమ్ లోకేషన్లలో ఒకటైన ఆర్ కేవీ రోడ్లో గ్లో బై కీర్తిలాల్స్ కొత్త షోరూంను ఏర్పాటు చేశామన్నారు. ఈ కొత్త షోరూమ్ గ్లో సిగ్నేచర్ కలెక్షన్లోని సొగ సైన, తేలికపాటి సహజ వజ్రాలు, బంగారు ఆభరణాలను, అభిరుచి గల పట్టణ కస్టమర్ల కోసం అం దుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. నేటి ఆధు నిక మహిళల జీవనశైలి, శైలిని ప్రతిబింబించేలా రూపొందించ బడిన ఈ షోరూమ్, కాలాతీత సొగసును మేళవించే ఆభరణా లతో ప్రత్యేకతను చాటుతుందన్నారు. గ్లో బై కీర్తి లాల్స్ నగర వాసులకు సరైన గమ్యస్థానంగా నిలుస్తోందని, ఈ విస్తరణ ద్వారా తాము కొత్త కస్టమర్లతో కనెక్ట్ అవుతూ, వృద్ధి ఆవిష్కరణల పట్ల మా వ్యూహాత్మక నిబద్ధ తను పునరుద్ఘాటిస్తున్నామన్నారు.బెంగళూరు, చెన్నై, కొచ్చి, త్రిస్సూర్, తిరుపూర్, హైదరాబాద్ లలో ఇప్పటికే ఉన్న నెట్వర్క్ లో చేరుతూ, ఈరోడ్ లోని ఈ కొత్త షోరూ మ్‌గ్లో బై కీర్తిలాల్‌కు భారత దేశంలో ఏడవ కేంద్రంగా నిలిచిందని అన్నారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అరెస్ట్



**ఉప్పల్ జూలై 09 (జనంసాక్షి):** ఐపీఎల్ టిక్కెట్ల విషయంలో బెదిరింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలపై హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మో హన్ రావును సీఐడీ అరెస్ట్ చేసింది. సన్రైజర్స్ హైదరాబాద్ టీమ్ను టిక్కెట్ల కోసం బెదిరించినట్లు చెబుతున్నారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా హెచ్సీఏపై కేసు నమోదైంది. విజిలెన్స్ శాఖ దర్యాప్తులో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే శంకర్

**కేశంపేట, జూలై 8 (జనంసాక్షి) :** కేశంపేట మండల అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు అమేర్ కొనియాడారు. మండలానికి డియంఎఫ్టి నిధులు మ oజూరు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో వికలా ంగుల పునరావాస కేంద్ర భవన నిర్మాణం కోసం 20 లక్షలు, నిర్ద వెల్లి గ్రామ ంలో ఈద్గా లో సిసి రోడ్లు, ఫ్లోరింగ్ నిర్మాణం కోసం 13 లక్షల 30 వేల రూపా యలు నిధులు ఎమ్మెల్యే మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈద్గాలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామ ముస్లిం సోదరుల తరఫున అమేర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ సినిమాలను ప్రకటించిన ఐఎండిబి

**ఖైరతాబాద్ , జూలై 09 (జనంసాక్షి) :** సినిమాలు, టివి షోలు, సెలెబ్రిటీ లపై సమాచారానికి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన, అధికారిక మూలమైన ఐఎండిబి www.imdb.com 2025లో ఇప్పటివరకు వచ్చి న అత్యం త ప్రాచుర్యం పొందిన భారతీయ సిని మాలు, జులై, డిసెంబరు 2025 మధ్య విడుదల అయ్యే ఎంతగానో ఎదురు చూడబడుతున్న భార తీయ సినిమాలను ప్రకటించింది. ఈ జాబితాలు, ఏ సినిమా చూడాలని కను గొనుటకు, నిర్ణయించుటకు ఐఎండిబిపై ఆధారపడే, ప్రపంచ వ్యాప్తంగా ఐఎండిబిని సందర్శించిన 250 మిలియన్లకు పైగా నెలవారి సందర్శకుల అసలైన పేజ్ వీక్షణల ఆధా రంగా తీసుకోబడ్డాయని ఐఎండిబి ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐఎండిబి వినియోగదారుల ప్రపంచవ్యాప్త పేజ్ వీక్షణల ఆధారంగా ఇంతవరకు ఛావా 2025లో విడుదల అయిన అత్య ంత ప్రాచుర్యం పొందిన భారతీయ సినిమా, కాగా కూలీ ఎంతగానో ఎదురు చూడబడు తున్న సినిమాల జాబి తాలో మొట్ట మొదటి స్థానములో ఉందన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా ఎబివిటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం జులై 9 (జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం మరియు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా వీరపట్నంలో మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కల్లెం సూర్య ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జూలై 9 న కేవలం ఐదుగురు తో ప్రారంభం అయి ఈ రోజు ప్రపంచం లోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా నిలిచింది అన్నారు ఏబీవీపీ కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేసారు వారి ఆశయాలను మరువొద్దు వాళ్ళ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు ఏబీవీపీ విద్యార్థుల కోసం ఏ కాదు సమాజం కోసం కూడా పని చేస్తుంది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీర పట్నం జిల్లా కన్వీనర్ శివ కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యంశెట్టి జగదీష్, పటేల్ గుణవంత్ రెడ్డి ,రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ మైలారం పవన్, నగర కార్యదర్శి రుద్రపల్లి మహేందర్, హైదరాబాద్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ నవీన్ ,హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పుప్పాల ఆదర్శ్, జస్వంత్, పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కోసం జోనల్ కమిషనర్‌తో సమావేశం



**అల్వాల్, జూలై 9(జనంసాక్షి):** మచ్చబొల్లారం డివిజన్ కాలనీల అభివృద్ధిపై బుధవారం జోనల్ కమీషనర్ అపూర్వ్ చౌహాన్ అధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ సమన్వయంతో ఏర్పా టు చేసిన ఈ సమావేశానికి మల్లారెడ్డి కాలనీ, సురభి కాలనీ, ప్రశాంతి విహార్, మల్లికార్జున నగర్‌ల నుండి సంక్షేమ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీలలో రహదారులు, పార్కుల అభివృద్ధి, చిన్నారుల కోసం ఆటస్థలాలు, ప్రాథమిక మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై కాలనీవాసులు అధికారులకు వినతులు సమర్పిం చారు. వినతులను సమీక్షించిన జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ మాట్లాడు తూ, కాలనీల అవసరాలను గమనించామని, అందిన ప్రతిపాదనలపై తక్షణమే విచారణ జరిపి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అభివృద్ధిలో భాగంగా అధికార యంత్రాంగం సమిష్టిగా పనిచేస్తుం దని తెలిపారు. ఈ సమావేశంలో మల్లికార్జున, రామకృష్ణ, ధర్మారెడ్డి, కుల్దీప్, నర్సింగ్, వెంకటేష్ పాల్గొన్నారు.

# తాండూర్ లో ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం ర్యాలీ





**తాండూరు జులై 8 (జనంసాక్షి):** ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం తాండూరు పట్టణంలో దాదాపుగా 500 మంది విద్యార్థులతో అంబేద్కర్ విగ్రహం నుండి ఇందిరా చౌక మీదుగా వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహం దగ్గర జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నర్సింలు మాట్లాడుతూ 1949 జూలై 09 న ప్రారంభమైన విద్యార్థి పరిషత్ నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడిందని గుర్తు చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం ఎన్నో ఉద్యమాలు చేస్తు విద్యార్థులకు ఎసమస్య వచ్చినా వేంటనే పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తుందన్నారు. ఈ దేశం కోసం స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది చనిపోతే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎంతో మంది కార్యకర్తలు జాతీయ జెండా కోసం ప్రాణాలు అర్పించిన వారు విద్యార్థి పరిషత్ కార్యకర్తలు మాత్రమే అన్నారు. ఇందిర గాంధీ 1975లో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమం చేసిందన్నారు. అంతే కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. నా రక్తం నా తెలంగాణ పేరుతో ఒకేరోజు ఇరవై వేల మంది విద్యార్థులతో రక్తదానం చేయడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన అధ్యాపకులు పూర్వ ఏబీవీపీ కార్యకర్త సిద్ధి లింగయ్య మాట్లాడుతూ .. ఏబీవీపీలో పనిచేయాలంటే పూర్వజన్మ సుకృతంఅన్నారు. దేశీయత ఐక్యమత్యం జాతీయ భావం అనేవి ఏబీవీపీ యొక్క ముఖ్యమైన లక్షణం అన్నారు. ఏబీవీపీ జ్ఞానం శీలం ఏకత అనే నినాదం తో పనిచేస్తుందని, ఏబీవీపీ అనేది దేశభక్తే ఊపిరిగా ధర్మ రక్షణ లక్ష్యంగా దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్ కుమార్, ఏబీవీపీ కార్యకర్తలు శ్వేత, నవీన్, లాలూ ప్రసాద్,వంశీ, వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యాచారంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం




**ఇబ్రహీంపట్నం, జూలై 9 (జనంసాక్షి):** కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా యాచారం మండల కేంద్రంలో యాచారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నుండి సాగర్ రహదారి పై దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భారీ నిరసన ప్రదర్శన సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. పెట్టు బడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను, రంగాలను ప్రైవేటు సంస్థలకు అప్ప చెప్పవద్దని, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని యదావిధిగా అమలు చేయాలని, 282 జీవో ని వెంటనే రద్దు చేయాలనీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పెట్టుబడిదారులకు ,ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి, సంఘటి,త అసంఘటిత రంగ కార్మికులకి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి, కార్మికులందరికీ సామాజిక భద్రతను ఏర్పాటు చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి నానక్ నగర్ మాజీ సర్పంచ్ డి పెద్దయ్య, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు పీరాటి వెంకటయ్య, పిఎన్ఎమ్ జిల్లా నాయకులు భూషణ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విప్లవ కుమార్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్ మౌనిక, జిఎంపిఎస్ నాయకులు బర్ల మల్లేష్, ప్రజా సంఘాల నాయకులులిఉడతల జంగయ్య, లాజర్, శ్రీరాములు, జంగయ్య, ఆంజనేయులు, కుమార్ ,భాస్కర్, గోపాల్, శ్రీశైలం, పి సత్యం, అంగన్వాడి అండాలు, భారతమ్మ, మిషన్ భగీరథ యాదయ్య, వెంకటేష్ ,రవి, క్రీడా రాములు, కృష్ణ మధ్యాహ్న భోజనం నరేందర్, పద్మ, ఆశ శోభ, బాలమణి, బీసీ డబ్ల్యూ బాల్రాజ్, శ్రీరాములు గ్రామపంచాయతీ బోడ కృష్ణ, రాము, కార్మికులు , పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

- **29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి**
- **సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**
- **సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్**



**తాండూరు జులై 9(జనంసాక్షి):** కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల కోసం కార్పొరేట్ల కోసం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో సీఐటీయు ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య పార్క్ నుండి శాంత్ మాల్ చౌరస్తా, భద్రప్పచౌక్ గాంధీ చౌక్ ఇంద్రా చౌక్, బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల రక్షణ కై జూలై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భాగంగా తాండూర్‌లో నిర్వహించిన సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్పొరేట్ల కోసం పెట్టుబడిదారుల కోసం తీసుకొ చ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మిక వర్గానికి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు ఏర్పడిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చారని, 8 గంటల పనిని రద్దు చేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని విమర్శించారు. సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తూ, చివరికి కార్మిక సంఘాలను సైతం రద్దు చేసేందుకు కూడా బరితెగించిందని విమర్శించారు. యాజమాన్యాలతో బేరసారాలు ఆడే అనే హక్కును తొలగించి భారత్ న్యాయ సంహిత చట్టం ద్వారా నాన్ బేయిలబుల్ కేసులుగా మార్చడం, పని స్థలాల వద్ద గేటు మీటింగ్లో కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని తుంగలోకి తొక్కుతున్నారని విమర్శించారు. చట్టాలు అమలు చేయని యాజ మాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటెట్ విభాగంగా మార్చడం స్కీం వర్కర్లను కార్మికులకు గుర్తించకుండా వెట్టి చేసే విధంగా లేబర్ కోడ్ లను రూపొందించారాని విమర్శించారు. కార్మికులకు సమ్మె చేయ లేని పరిస్థితులను కల్పించి నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలను రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రజలు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి యు మల్క య్య, సిఐటియు తాండూర్ డివిజన్ నాయకులు కృష్ణ, అంబరప్ప ,నర్సిములు ,షబ్బీర్ ,అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు బాలమణి, భేబి రామంజమ్మ, రాజేశ్వరి, విజయలక్ష్మి, జయంతి, సంధ్యారాణి, సరస్వతి, సుధారాణి ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ఏఎన్ఎంలు భారతి, మల్లమ్మ, ఈసీ ఏఎన్ఎం సుమలత, శామప్ప ,బిచ్చప్ప పాల్గొన్నారు.

### కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు

# బాధ్యతాయుతంగా పనిచేయాలి...చల్లా శోభన్

**శేరిలింగంపల్లి, జులై 09 (జనంసాక్షి) :** కార్మికులు, శ్రామికులు లేని సమాజ మనుగడ అసాధ్యమని, సంపద సృష్టికర్తలైన శ్రమజీవుల హక్కుల పరిరక్షణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కొనసాగించాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి జిల్లా సిఐటియు నాయకులు చల్లా శోభన్ పేర్కొన్నారు. వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర కమిటీ పిలుపుమేరకు భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. సిఐటియు, ఏఐటియుసి యూనియన్ల ఆధ్వర్యంలో చందానగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం నుండి అసంఘటిత, వివిధ కార్మికులను సమీకరించి నాయకులు భారీ నిరసన ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినదించిన కార్మికులు, ట్రేడ్ యూనియన్ల నాయకులు కార్మిక సంక్షేమానికి గొడ్డలిపెట్టుగా మారిన కార్మిక వ్యతిరేక బిల్లులను సత్వరమే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలను అమలు చేస్తూ ప్రభుత్వంగా సంస్థలను పరిరక్షించాల్సిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం విధిగా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, తప్పనిసరిగా పని వేళలను ఎనిమిది గంటల వరకే నిర్వహించేలా ప్రభుత్వాలు, లేబర్ కమిషనర్ కార్యాలయాలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత తద్వారా జీవిత భద్రత లేకపోవడం వల్ల మధ్యలోనే వారి జీవితాలు అర్ధాంతరంగా ముగిసిపోతూ వారి కుటుంబాలు రోడ్డు మీదికి వస్తున్నాయని, ఓవైపు దేశం అభివృద్ధి గురించి గొప్పగా చెప్పుకునే జాతీయ నాయకులు అంతర్లీనంగా జరుగుతున్న దాష్టికాన్ని గమనించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, కార్మికులు తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను నేడు



బూర్జువా సిద్ధాంతాలను పెంచి పోషిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని తుంగలోతొక్కి పెట్టుబడిదారీ వ్యవస్థను పెంచి పోషిస్తున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల భద్రత, సంక్షేమం, ఉద్యోగ పరిరక్షణకు వామపక్షాలు, అనుబంధ ట్రేడ్ యూనియన్లు ఎప్పుడూ గొడగై నిలబడుతాయని వారు భరోసాని వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి పరిధిలో ఏ కార్మికుడికి ఇబ్బంది కలిగినా తనను స్వచ్ఛందంగా సంప్రదిస్తే వారికి న్యాయం జరిగేంత వరకు కార్మిక పోరాటాన్ని కొనసాగిస్తానని ఈ సందర్భంగా వారు ధీమాను వ్యక్తం చేశారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్లో జరిగిన వీరోచిత పోరాటంలో రోజువారి పనిగంటలను ఎనిమిది గంటలకు కుదింపజేసుకొని చట్టం చేయించుకున్న ఘనత వారికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగర కృష్ణ, చందు, శివాని, నాగమణి, శ్రీలత, నీరజ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధికి పెద్దపీట అవిశ్రాంత కృషి

**శేరిలింగంపల్లి, జులై 09 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర అభివృద్ధికై అవిశ్రాంత కృషిని సలుపుతానని, ప్రజల నమ్మకాన్ని నిజం చేయడానికి ఎంత దూరమైనా వెళతానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. ఈ మేరకు నియోజకవర్గ శేరిలింగంపల్లి డివిజన్ పరిధి హెచ్ఏఎల్ కాలనీలో 4 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణం పనులను బుధవారం సర్కిల్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి అరికెపూడి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ హెచ్ఏఎల్ కాలనీలో సుదీర్ఘంగా ఉన్న రోడ్ల సమస్య కాలనీతో పాటు కే ఎం ఆర్ ఎస్టేట్ పారా అమౌంట్ కాలనీలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు త్వరలోనే తీరబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మొదటి నుండి శేరిలింగంపల్లి ప్రజలు తనను ఎంతో ఆదరాభిమానాలతో ఆశీర్వదిస్తున్నారని, సొంత కుటుంబ సభ్యునిగా భావిస్తానని, అందుకే ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎన్ని నిధులనైనా తెప్పించి అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తానని అరికెపూడి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న కోట్ల రూపాయల నిధులతో నూతనంగా రోడ్లు, మౌలిక సదుపాయాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నామని తెలిపా



రు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ పరిధిలోని ఆయా కాలనీల అభివృద్దే ధ్యేయంగా అనేక కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అరికపూడి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని, తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, ఇందుకోసం పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిచేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆశాభావం వ్యక్తం చేశారు. రోడ్లుసహా ఇతర అభివృద్ధి పనులను అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, ఎక్కడా రాజీ పడకూడదని సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత సుఖవంతమైన మెరుగైన రవాణా సౌకర్యంకొరకు శాయశక్తులా కృషి చేస్తానని పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్ర మంలో ఇంజనీరింగ్ విభాగం డిఇ ఆనంద్, ఏఇ భాస్కర్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ధాత్రి గౌడ్, హరికృష్ణ, ఆయా కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవితంలో...రైతును జవాన్లను మరవద్దు

- మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సాహూ శ్రీలత లక్ష్మీకాంత్

**తాండూరు జులై 9(జనంసాక్షి):** మన నిత్యజీవితంలో .రైతును జవాన్లను మరవద్దని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సాహూ శ్రీలత లక్ష్మీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్నేహితుల తో సరదాగా విలేజ్ థీమ్ ఏర్పాటుచేసి పల్లెటూరి వాతావరణం ఎద్దుల బండి ,పొలాల వాతావరణం స్నేహితులకు మిల్లెట్స్ తో(కొర్ర నూడిల్స్, సామర్ల పెరుగన్నం



,వాసన పోలి ఇడ్లీ, సజ్జ రొట్టె ,నువ్వుల పచ్చడి, ఉలువల పచ్చడి, రాగులు, బెబ్బర్లు 98శాతం అన్నీ వంటలు కూడా నూనె లేకుండా చేసినటు వంటి వంటలను తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సాహూ శ్రీలత లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. మనం ప్రతి రోజు హాయిగా నాలుగు ముద్దలు తింటున్నామంటే కారణం రైతులన్నారు. అదేవిధంగా మనం ఇంత ప్రశాంతంగా నిద్రిస్తున్నామంటే కారణం జవాన్లు కాబట్టి మనమందరం కూడా మన నిత్యజీవితంలో గుర్తు పెట్టుకోవడం మన కనీస బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### మణికొండ జలమండలి నూతన

# జి.ఎంకు శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్,జులై9(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ జలమండలి జి.ఎం అధికారిగా శ్రీనివాస్ రెడ్డి నూతన బాధ్యతలు చేపట్టడంతో మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా సమయ పాలనతో నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలి



**ఇబ్రహీంపట్నం , జూలై 9 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని ఇంద్రపార్క్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఐఎన్టియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాల అధ్యక్షులు కొమ్ము సురేష్, పాలకుర్ల ఐలేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులకు పరామర్శించిన ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొడంగల్, జూలై09 (జనంసాక్షి):** కొడంగల్ మున్సిపాలిటీ మాజీ రెండో వార్డ్ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ చిన్నమ్మ ఆర్ .గౌరీశ్వరరావు కొడంగల్ మాజీ సర్పంచ్ సతీమణి కీర్తిశేషులు ఆర్ .శశికళ గత రెండు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కొడంగల్ లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించి తన ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ బొంరాస్ పేట్ మండల అధ్యక్షులు కోట్ల యాదగిరి,బీఆర్ఎస్‌పార్టీ నాయకులు సోమనాథ్, పాల్గొన్నారు.

# రోజుకు 8 గంటల పని దినాన్ని అమలుపర్చాలి

### – పిఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ



**హయత్ నగర్, జులై 09 (జనంసాక్షి):** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, ప్రజా సంఘాలతో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో పనామ చౌరస్తాలో జరిగిన ర్యాలీ, ధర్నాలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనసూయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని గంటలను పెంచడం అంటే పని దినాల పై దాడి చేయడమే అని వారు అన్నారు. ఇది కార్మికుల జీవించే హక్కును కాలరాయడమే, నాలుగు లేబర్ కోడ్ లను అమలు పరచడం వలన అనేక దశాబ్దాలుగా కార్మికులు సాధించుకున్న హక్కులను కోల్పోతారని దీని వలన బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్ల కు లాభాలు దండు కుంటారు, కార్మికుల జీవితాలు మరింత పేదరికంలోకి నెట్టబడతా యని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక, ప్రజా వ్యతి రేక విధానాలను మానుకోని ఈ డిమాండ్లను అమలు చేయాలని వారు కోరారు. కార్పొరేట్ అనుకూల 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి, సమాన పనికి సమాన వేతనాలను అమలుపరచాలి, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ రద్దు చేయాలి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం నిలిపివేయాలి, ఎనిమిది గంటల పని దినాన్ని అమలుపరచాలి, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలను అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు, వివిధ రంగాల కార్మికులు, పాల్గొన్నారు.